రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 08, 2014

# <u>ఆగస్తా వెస్ట్లాండుపై రక్షణ మంత్రి రాజ్య సభలో ఇచ్చిన వివరణ</u>

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

రక్షణ మంత్రి శ్రీ ఎ.కే. ఆంథోని గారు ఫిబ్రవరి 5, 2014 నాడు రాజ్య సభలో స్వస్చందముగా ఒక వివరణను ఇచ్చారు. ఆయన ఇచ్చిన వివరణ పత్రికల్లో విడుదలైన ఇటలీ కోర్టులో పిర్యాదుదారులు వెలువరిచిన పత్రాలనుంది సేకరించిన వివరాలపై ఆధారపడిన వార్తలకు సంబంధించినవి. శ్రీ గుఇడో హస్చ్కే దగ్గర దొరికిన పత్రాలలో రెండుముఖ్యమైన వివరాలు ఉన్నాయని రక్షణ మంత్రి చెప్పారు. దానిలో "ఎఫ్.ఎ.ఎం." (లేక ఫాం) అనే పదం ఫామిలీ ని (కుటుంబాన్ని ) గురించినది, అది త్యాగి గారి కుటుంబాన్ని ఉదహరిస్తున్నది అని తాను నమ్ముతున్నట్టు ఆయన తెలిపారు. కానీ 'ఎ.పి.' అనే పదాలు ఎవరిని గురించి అన్నది తెలియలేదని చెప్పారు. మరోకటి శ్రీ క్రిస్టియన్ మిచెల్ అనే అతను భారత నాయకులను లక్ష్యంగా చేసుకొన్న కొన్ని వివరాలకు సంబంధించినవని ఆయన తెలిపారు.

మంత్రిగారిని మరికొన్ని వివరాలను అడిగి ఉండవచ్చు, కానీ అప్పుడు కొనసాగుతున్న గందరగోళంలో అటువంటిది చేయడానికి సాధ్యం అని నేను భావించలేదు. రక్షణ మంత్రిని వివరణలు కోరాల్సిన నాకున్న సందేహాలను ఇక్కడ వివరిస్తాను.

ఇటలీ మధ్య వర్తుల నుండి మార్చి 15, 2008 నాడు సేకరించిన వివరాలు వారికి భారత దేశంపై ఉన్న అవగాహనను తెలుపుతున్నాయి. దానిలో ఇలా ఉన్నది, "వి.ఐ.పి. లావాదేవీల వెనుక ఉన్న బలం శ్రీమతి గాంధి, ఆమె ఎం.ఐ.- 8లో ఇక పయనించరు." ఈ పత్రములో కొందరు వ్యక్తుల జాబితా ఉన్నది, వారిలో శ్రీమతి గాంధికి దగ్గరగా ఉండే వివిధ మంత్రులు, పార్టీ అధికారుల పేర్లు కూడా ఉన్నాయి.

“రాజకీయం” అనే తలకట్టుతో ఉన్న మరోచోట సేకరించిన లెక్కల పట్టికలో ‘ఎ.పి.’ అనే వారి పేరు ఉన్నది. దాని తరువాతి లైనులో ““ఎఫ్.ఎ.ఎం.” ఉన్నది, దానిని ఇప్పుడు ఒక కుటుంబం గురించి అని ఒప్పుకొంటున్నారు.

ఇప్పుడు ఈ లావాదేవీలో ముడుపులు చేతులు మారాయని, దాని వలన భారత వ్యవహారాన్ని అవి ప్రక్కదారి పట్టించినట్టు ఒప్పుకొంటున్నారు. అందువలన ఆ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసారు. ఈ వ్రాతల వివరాలు 1987 లో స్వీడన్ లో సేకరించిన వివరాల్లో మార్టిన్ ఆర్డ్బో ‘క్యు’ అన్న పదాన్ని వ్రాసిన విధాన్ని గుర్తుచేస్తున్నాయి అని నేనిదివరకే చెప్పాను. తరువాత ఆ ‘క్యు’ అన్న వ్యక్తి ఎవరని తెలిసింది. కాగితంపై వ్రాసిన వ్రాతలను రాజకీయ రంగములో ఎవరిని గుర్తించడం ఏమైనా రాకెట్ సైన్సా? మద్య వర్తులు ‘కుటుంబం’ అనే పదాలను వాడడం ఏమైనా అసాదారణమా?

మామూలుగా పదాలకు కొన్ని అర్థాలు ఉన్నప్పుడు, ‘ఫామిలీ’ (కుటుంబం) అనే పదానికి భారత దేశములో మామూలుగా అర్థం చేసుకొనే విధంగా కాకుండా మరో అర్థం ఇవ్వడం ఎలా సాధ్యం?

✶✶✶✶✶